



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 77 | 31-05-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

# పట్టణ పేదలకు పెద్దన్న
# రేవంత్‌రెడ్డి కానుక



- పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక
- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు.

వార్త 2లో



## ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది.

2



## బంగారానికి తగ్గుతున్న డిమాండ్

దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది.

2



## బాల్క సుమన్ వ్యాఖ్యలు దుర్మార్గం

- అందుకే అరెస్ట్ చేసిన పోలీసులు
- బల్క వెనక కెసిఆర్ కుట్ర దాగివుంది
- మీడియాతో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. ¬

2



2

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది.

## రైతులకు వాతావరణ సూచనలు

- తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం
- ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల


2 లో..



రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు.

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

- ప్రజాఎక్కు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం
- ప్రభుత్వం తీరుపై బండరు దత్తాత్రేయ విమర్శలు



పెద్దపల్లి,

లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు.



సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు

## కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క

2

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది.




## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది.

2



## గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం

2 లో..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు.

# ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

### ఆర్‌బిఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి

ముంబయి, అక్షరకలం ప్రతినిధి

దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది. ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఇందులో ఎక్కువగా వుంటున్నాయని తెలిపింది. 2025-26లో మొత్తంగా నకిలీ నోట్ల సంఖ్య 2,29,746కి పెరిగిందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2,17,396గా వుందని ఆర్ బి ఐ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2024-25లో నకిలీ రూ.500 నోట్లు 20.5 శాతం పెరిగాయి. అంతకుముందు 1,17,722 గుర్తించగా, తర్వాత ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ ఉండే నోట్లు నకిలీ చలామణి కూడా బాగా పెరిగిందని ఆ నివేదిక తెలిపింది. ఏడాది క్రితం 253 నోట్లు బయటపడగా అవి 47.4శాతం పెరిగి 373కి చేరాయి. ÷ఔ.200 నకిలీ నోట్ల సంఖ్య తగ్గింది. 2024-25లో 32,600 వుండగా, 2025-26లో 30,591కి పడిపోయింది. అలాగే వంద నోట్ల నకిలీ కూడా తగ్గింది. 51,069 నుండి 45,621కి పడిపోయింది. రూ.50నోట్లు నకిలీ కూడా 12,015 నుండి 10,274కి తగ్గింది. ÷ఔ.2 వేల నోట్లు చలామణి నుండి ఉపసంహరించడంతో వాటి నకిలీ దాదాపు పడిపోయిందని చెప్పవచ్చు. అంతకుముందు ఏడాదిలో 3508 బయటపడగా, 2025-26లో ఈ సంఖ్య 824కి తగ్గిపోయింది. ఆర్ బి ఐలో 2.4శాతం అంటే 5,412 నకిలీ నోట్లు కనుగొనగా ఇతర బ్యాంకుల్లో మొత్తంగా 97.6శాతం అంటే 2,24,334 నోట్లు కనుగొన్నారని నివేదిక పేర్కొంది. ఇంకా పోలీసులు, ఇతర ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నవి ఇందులో కలపలేదని తెలిపింది. పాడైపోయిన నోట్లను తీసివేయడం బాగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 2025-26లో ఈ సంఖ్య 1.72లక్షల నోట్లుగా వుండగా అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 2.38 లక్షలుగా వుంది.

# బంగారానికి తగ్గుతున్న డిమాండ్

### మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు

ముంబయి, అక్షరకలం ప్రతినిధి

దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది. గుడ్‌రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# బాల్క సుమన్ వ్యాఖ్యలు దుర్మార్గం

### అందుకే అరెస్ట్ చేసిన పోలీసులు

### బల్క వెనక కెసిఆర్ కుట్ర దాగివుంది

### మీడియాతో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పెదలపై కోపమా?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు.బీఆర్‌ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్‌ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్ ÷ర్ అయ్యారు.

# రైతులకు వాతావరణ సూచనలు

### తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం

### ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గర్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి మరియు ప్రత్యేకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి



చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే సూచనలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు..

# కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్‌ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

### తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం

### ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక

### పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు

### ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.



శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

### నిబంధనలపై అమెరికా యూటర్న్

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్‌ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్‌ఎస్ తెలిపింది (ఉస॥ని అజీసట ఖసనీఇ౹బబ). ప్రత్యేకించి అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే లేదా జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన ఉద్యోగాల్లో ఉన్నవారికి మినహాయింపులు లభించే అవకాశం ఉందని యూఎస్‌సీఐఎస్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

### గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు.1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

### జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం


### కేశవరావు కమిటీ తొలి భేటీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ ఛైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





## అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో

# ఊహించని పరిణామం!?

**భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు.**

అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది? ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ–సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది. తోటి ఆటగాడు తిలక్ వర్మ చర్మ రంగును ఉద్దేశిస్తూ 'ఓయ్.. అంధేరా' (చీకటి) అంటూ అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. జాతివివక్ష పూరిత వ్యాఖ్యల కిందకు ఇవి వస్తాయంటూ నెటిజన్లు అర్ష్‌దీప్‌పై మండిపడ్డారు. ఈ వరుస వివాదాల నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లపై కఠినమైన నిబంధనలు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇకపై ఆటగాళ్లు తమ వ్యక్తిగత ఖాతాల నుంచి జట్టుకు సంబంధించిన ఎలాంటి వీడియోలను పోస్ట్ చేయకూడదని, ఏవైనా ఉంటే ఫ్రాంచైజీ అధికారిక ఖాతాల ద్వారానే విడుదల చేయాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మానసిక ఒత్తిడి వల్లే అర్ష్‌దీప్ తన పాత పోస్టులన్నింటినీ డిలీట్ చేసి ఉంటాడని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ జట్టు ఆరంభంలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే.





## పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్

# అయ్యర్ గుడ్ బై..?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది.అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రమణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




## బాబీ డియోల్ బందర్ మూవీ

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, పాత్రల్లో మెరుస్తున్నారు.




# పెద్దిపై అసత్య ప్రచారం

## ఇద్దరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

'పెద్ది'పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు సమాచారం. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా విషయంలో టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా దీనిపై ఆన్‌లైన్ వేదికగా అసత్య ప్రచారం చేస్తోన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసింది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు 'పెద్ది'పై ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నట్లు టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆధారాలను సేకరించిన చిత్రబృందం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే చిత్ర నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న విషయం తెలిసిందే. సినిమా కాపీరైట్‌కు సంబంధించి చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన మద్రాసు హైకోర్టు వెకేషన్ బెంచ్ తాజాగా మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలు చేపట్టినట్లు అయింది. ఇప్పుడు ఇలా సోషల్ మీడియాలోనూ చిత్రబృందం యాక్టివ్‌గా ఉంటూ నిశితంగా పరిశీలించి నెగెటివిటీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది

# ఎపిక్ నుంచి ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్– ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.






# సామాజిక బాధ్యతలో 'వియాష్ సైంటిఫిక్' ఆదర్శం

సంక్షేమ హాస్టళ్లకు రూ. 30 లక్షల విరాళం

ఆర్థిక సహాయం చెక్కును అందుకున్న నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్

ఇతర పరిశ్రమలు కూడా ముందుకు రావాలని పిలుపు



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పరిశ్రమలు సామాజిక బాధ్యత గా ప్రజల సంక్షేమానికి తమవంతు సహకారం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.30.00 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా శనివారం వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ తరఫున హెచ్ఆర్ హెడ్ మోహన్, ప్లాంట్ హెడ్ కొడాలి అచ్యుత, భాస్కర్ రావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సతీష్ తో కలిసి, ఈ ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన సి ఎస్ ఆర్ చెక్కును జిల్లా కలెక్టర్ కు అధికారికంగా అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లాలో ఉన్న వివిధ కంపెనీలు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.వియాష్ కంపెనీ లాగే ఇతర కంపెనీలు సైతం ముందుకువచ్చి సామాజిక బాధ్యత గా సహకారం అందించాలని కోరారు.గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్, ఉపాధి కల్పనాధికారి పద్మ, ఉన్నారు.

# వరి కొయ్యలను కాల్చి పర్యావరణాన్ని పాడు చేయకండి



అక్షరకలం కోదాడ

వరి కొయ్యలను కాల్చి పర్యావరణాన్ని పాడు చేయవద్దు అని ఏవో రజని, ఎస్సై గోపాల్ రెడ్డి, సర్పంచ్ మందుల నాగయ్య లు రైతులకు విజ్ఞప్తి చేశారు.శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామం గ్రామపంచాయతీ ఆవరణలో వరి కొయ్యలను తగలబెట్టొద్దని రైతులకు అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, నాయకులు ఇర్ల నర్సిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఏఈఓ సల్మా , కార్యదర్శి అవినాష్ రెడ్డి , పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద దిక్కుగా 'ప్రత్యేక ప్రజావాణి'

--- బాధితులతో స్వయంగా మాట్లాడిన కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం


వయో వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. వయో వృద్ధులు, దివ్యాంగులకు ఉద్దేశించి ప్రతినెలా చివరి శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న "ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని" సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగులకు ఉద్దేశించి నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వారి నుండి సమస్యల పరిష్కారమై సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రత్యేక ప్రజావాణికి 64 మంది వయో వృద్ధులు, దివ్యాంగులు హాజరై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఒక్కో పిర్యాదుదారు సమర్పించిన దరఖాస్తులను చదివి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. పిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఫించన్లు, సదరం సర్టిఫికెట్లు,పిల్లలు తల్లిదండ్రులను చూడని కేసులు,భూములు,తదితర కేసులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ, మునుగోడు సీడీపీవో లావణ్య, తదితరులు ఉన్నారు.




# కదిలివచ్చిన ఆశ.. కంటికి నిలిచిన దృశ్యం..












ఆఫీసు ప్రాంగణం అంతా జనసందోహం.. కానీ ఆ గుంపులో ఒక ప్రత్యేకమైన నిశ్శబ్దం, అంతే ప్రత్యేకమైన ఆశ కనిపించాయి. శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన 'ప్రత్యేక ప్రజావాణి' కార్యక్రమానికి తరలివచ్చిన వయోవృద్ధులు, దివ్యాంగుల రాక అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. తమ సమస్యలకు ఎక్కడో ఒకచోట పరిష్కారం దొరక్కపోతుందా అన్న నమ్మకంతో, నడవలేని స్థితిలో ఉన్నా ఒకరి ఆసరా తీసుకుంటూ కొందరు.. చేతిలో కర్రపట్టుకుని తడబడుతున్న అడుగులతో మరికొందరు ప్రజావాణికి చేరుకున్నారు. అయితే అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరితో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వారితో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కారింగు శ్రీనివాస్ గౌడ్...
(అక్షరకలం ఫోటోగ్రాఫర్ నల్గొండ)

# ఆహార భద్రత ఉల్లంఘిస్తే ఉపేక్షించం

రూ.7.91 లక్షల జరిమానా

నల్గొండలో 20 అడ్జుడికేషన్ కేసుల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సంచలన తీర్పు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



జిల్లాలో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం -2006 నిబంధనలను ఉల్లంఘించిన వివిధ ఆహార వ్యాపార సంస్థలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 20 అడ్జుడికేషన్ కేసులను విచారించిన నల్గొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, నిందితులకు మొత్తం రూ. 7,91,000 భారీ జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

అన్ని రకాల వ్యాపారాలపై నిఘా..

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడిన పలు రిటైల్ దుకాణాలు, హోటళ్లు, కిరాణా షాపులు, తయారీ యూనిట్లు, పాల సేకరణ కేంద్రాలు (మిల్క్ సెంటర్లు), బేకరీలపై ఆహార భద్రతాధికారులు కేసులు నమోదు చేశారు. వీటికి సంబంధించిన పక్కా ఆధారాలను అడ్జుడికేటింగ్ అధికారికి సమర్పించడంతో ఈ జరిమానాలు ఖరారయ్యాయి. ఈ కేసుల విచారణ ప్రక్రియలో సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి, నల్గొండ జిల్లా ఆహార భద్రతాధికారి ఎన్. శివశంకర్ రెడ్డి హాజరై కేసుల సమగ్ర వివరాలను కోర్టుకు నివేదించారు.

లైసెన్స్ తప్పనిసరి.. నాణ్యతలో రాజీ పడొద్దు..

ఈ సందర్భంగా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఆహార వ్యాపార సంస్థ వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ప్రాథమిక బాధ్యత.వ్యాపారులు తమ వ్యాపార పరిధికి అనుగుణంగా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు. ఆహార భద్రతా ప్రమాణాలను నిరంతరం పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు. ?జిల్లాలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై భవిష్యత్తులోనూ చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గూగులోతు అరుణా శంకర్ నాయక్

అక్షరకలం చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గూగులోతు అరుణ శంకర్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఇందులో భాగంగా ఆయన మాతృమూర్తి కోమటిరెడ్డి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేయించి,అద్దాలు అందించి,అవసరం ఉన్న వాళ్లకు ఆపరేషన్లు చేయించి మందులను అందజేశారని అన్నారు.అదేవిధంగా



నియోజకవర్గంలోని విద్యార్థినీ,విద్యార్థుల పై చదువులకై ప్రోత్సాహంగా ఇంటర్మీడియట్,టెన్త్ క్లాస్,విద్యార్థులకు తన సొంతంగా నగదును బహుమతిగా అందిస్తున్నారని,నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఆరోగ్యం విషమించిన వారికి ఆపరేషన్ చేయించి ఆదుకుంటున్నారని,నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న ప్రజాదరణ పొందుతున్న నాయకుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్భంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# తాటికోల్ గ్రామసభలో సమస్యల జాతర

పల్లె దవాఖానాపై గ్రామస్తుల నిలదీత

కోరం లేకపోవడంతో గంటపాటు వాయిదా

ఆదాయ వ్యయాలు, పాఠశాల ప్రవేశాలపై చర్చ

పాత బిల్లులు చెల్లించాలని డిమాండ్

అక్షరకలం దేవరకొండ

స్థానిక తాటికొల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శనివారం నిర్వహించిన గ్రామసభ తీవ్ర చర్చల మధ్య సాగింది. తొలుత సభ ప్రారంభ సమయానికి నిర్దేశిత సభ్యుల సంఖ్య (కోరం) లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి సభను గంటపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత గ్రామస్తులు, సభ్యులు తగిన సంఖ్యలో హాజరుకావడంతో వాయిదా పడిన గ్రామసభను తిరిగి ప్రారంభించారు.

గ్రామాభివృద్ధి, పాఠశాల నమోదుపై చర్చ

సభ ప్రారంభమైన అనంతరం గ్రామంలోని పలు ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయ వ్యయాల వివరాలను అధికారులు చదివి వినిపించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, రాబోయే విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామ సమస్యలపై ప్రజలు గళమెత్తారు. గతంలో ఎంబీ రికార్డులు పూర్తయి, పనులు చేసినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లుల డబ్బులను ఇంతవరకు ఎందుకు చెల్లించలేదని అధికారులను నిలదీశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పల్లె దవాఖానా' ఎప్పుడు తెరుస్తారు.?

గ్రామసభలో ప్రధానంగా "పల్లె దవాఖానా" అంశం చర్చకు వచ్చింది. గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానాను ఎప్పుడు అందుబాటులోకి తెస్తారని, ఎప్పటి నుండి సేవలు ప్రారంభిస్తారని గ్రామస్తులు అధికారులను గట్టిగా అడిగారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే పల్లె దవాఖానాను ఘనంగా ప్రారంభిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్ , వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ ; - జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,30)**



నారాయణపేట: గ్రామాల్లో విద్యార్థులందరూ చదవాలని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సూచించారు. (అమ్మ బాట --- అంగన్వాడి బాట) కార్యక్రమంలో భాగంగా శనివారం అప్పంపల్లి గ్రామంలో నిర్వహించిన యూనిఫాం పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాలైన చిన్నపిల్లలకు ప్రభుత్వ యూనిఫామ్లు, అవసరమైన సామగ్రి పంపిణీ చేయబడింది. కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, గ్రామాల్లో పిల్లల డ్రాప్‌ఔట్ తగ్గింపు ప్రభుత్వ ప్రాధాన్యమైన అంశం అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు భక్తియుక్తంగా పాఠశాలకు పంపాలని, చదువును కల్తీగా తీసుకోవాలని ఆయన సూచనలు చేశారు. "ప్రాథమిక విద్యే భవిష్యత్తుకు దారితీస్తుంది. ఒక్కొక్క గ్రామంలోనూ పిల్లలు చదువుకు దూరమ కాకుండా స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పర్యవేక్షణ చేపట్టాలి" అంటూ కలెక్టర్ అన్నారు. అమ్మ బాట --- అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా పల్లె పిల్లలకు అవసరమైన విద్యాబోధక, దుస్తులు, పాఠ్యసామగ్రి అందజేయడం ద్వారా పాఠశాలకు రుచిచూసే వాతావరణాన్ని ఏర్పరచాలని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, అప్పంపల్లి గ్రామ సర్పంచ్ కళ్యాణి అనిల్ కుమార్, మండల విద్యాధికారి కరిముల్లా, మండల తహసిల్దార్ రామకోటి, అంగన్వాడి ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. సర్పంచ్ కళ్యాణి అనిల్ కుమార్ పేర్కొన్నట్టే, స్థానిక సమాజం ఈ అంశంపై మరింత కృషి చేస్తుందని, స్కూల్ యాజమాన్యంతో కలిసి మూలవిభాగాలపై ప్రత్యేక శిబిరాలు, అవగాహన సమావేశాలు నిర్వహించామనాయి. మండల విద్యాధికారి కరిముల్లా మరియు తహసిల్దార్ రామకోటి కూడా విద్యపై స్థానిక స్థాయిలో నిరంతర జాగ్రత్త అవసరమని, పిల్లల హాజరు, పరీక్షలలో పాల్గొనడాన్ని పర్యవేక్షించమని ఆశిచ్చారు.

కలకలిగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల డైరెక్ట్ సూచన ప్రకారం, గ్రామ గ్రామాల్లో విద్యార్థుల హాజరు రికార్డ్‌లు సమీక్షించి డ్రాప్‌ఔట్ కారణాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే పాఠశాలలకు ప్రేరణా తోకలు, నర్సరీ-ప్రైమరీ కలికాల దశల్లో అదనపు ఉపాధ్యాయులను నియమించడం వంటి చర్యలు తీసుకునే అవకాశముందని కూడా తెలిపారు. ప్రేక్షకులు మరియు తల్లిదండ్రులు యూనిఫాం అందుకుని సంతోషం వ్యక్తపరిచారు. చాలా కుటుంబాల చిన్నారుల్ని అనుమతులతో పాఠశాలకు పంపకుండా ఉండే పరిస్థితే తప్పటడుగూ తగ్గించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ల సంఘం అధ్యక్షులు



**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లను, తెలంగాణ మున్సిపల్ కమిషనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ సాబేర్ అలీ శనివారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమీషనర్ల సంఘం -2026 డైరీని అందజేశారు. భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యే ల సహకారంతో భువనగిరి మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్ పచ్చల జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీబీనగర్ లో ఇందిరా మహిళా శక్తి అవగాహన ర్యాలీ



**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, మహిళా వారోత్సవాల్లో భాగంగా ఉల్లాస్ అవగాహన ర్యాలీ 'ఇందిరా మహిళా శక్తి' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీబీనగర్ గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం మహిళలకు విద్యా మరియు సామాజిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల మహేష్ గౌడ్, మరియు ఏపిఎం మీనా, సీ సీ లు పరుశురాం, నర్మధ, శ్రీలత, వివో అధ్యక్షురాలు, వివోఏలు, లావణ్య, నాగమణి , ప్రమీల, భాగ్య , అనిత, మంజుల, స్వప్న, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం ---కౌన్సిలర్ నేహా నాజ్

**అక్షరకలం కోదాడ**



కోదాడ పట్టణంలోని 26వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని స్థానిక కౌన్సిలర్ నేహా నాజ్ తెలిపారు. శనివారం వార్డు పరిధిలో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ.2 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు, మిషన్ భగీరథ గుంతలు పూడ్చే పనులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కల్వర్టు నిర్మాణంతో స్థానికులకు ఇబ్బందులు తొలగిపోతాయని, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయిస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షమీ, కాజా భాయ్, బాబా, ఉద్దండు, బాశుమియా, బాగ్దాద్, నాసిర్, గురునాథం, సుజావుద్దీన్, బడే మియా, మున్ని, మౌలానా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే తొలి అడుగు

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో సెంటర్‌లో శనివారం అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ప్రతి ఇంటింటికీ తిరుగుతూ, బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల బాలురు, బాలికలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో పాటు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నాణ్యమైన బోధన అందిస్తున్నామని, అలాగే పౌష్టికాహారాన్ని కూడా సమకూరుస్తున్నామని వివరించారు. పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలే తొలి అడుగు అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, ఎన్. అపర్ణ, డి. జ్యోతి, బుజ్జమ్మ, కృష్ణవేణి, శోభారాణి, మమత, అలాగే తల్లిదండ్రుల తరపున కిషోర్ మరియు స్థానిక బాలురు, బాలికలు, మహిళలు పాల్గొన్నారు.



## జూన్ 2న తెలంగాణ అవతరణ వేడుకలు

**ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశం**

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 8 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంవత్సరపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో గౌరవ మంత్రివర్యులచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, ఇందుకుగాను పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను సిద్ధం చేయాలని,అలాగే గ్రౌండ్ లో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు మేయర్ ప్రజాప్రతినిధులు ముఖ్యులను రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించాలని, అలాగే ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రికలు వెళ్లేలా చూడాలని ఆర్డీఓను ఆదేశించారు. శానిటేషన్ తోపాటు, క్లాక్ టవర్, కలెక్టరేట్ వద్ద ముందు రోజు నుండే విద్యుత్ దీపాలతో అలంకరించాలని నల్గొండ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అవతరణ వేడుకలకు సిద్ధం చేయాల్సిందిగా పోలీస్ అధికారులతో కోరారు. అలాగే అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథితుల సందేశానికి అవసరమైన నోట్స్ అన్ని శాఖలు సమర్పించినందున సందేశాన్ని తయారు చేయాలని సిపిఓ ను ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లను గృహ నిర్మాణ శాఖ పీడి చూడాలని, యాంకర్, పాఠశాల విద్యార్థులచే 2 సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ అవార్డుల విధులను జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, కార్యక్రమానికి వచ్చిన వారందరికీ అవసరమైన టీ, స్నాక్స్ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల అధికారులను, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధి తెలిపే శకటాలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తూ డిఆర్డిఓ వీటికి ఇంచార్జిగా వ్యవహరించాలని చెప్పారు. అలాగే వివిధ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, వీటన్నిటిని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సమన్వయం చేయాలని చెప్పారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

**65వ నెంబర్ జాతీయ రహదారిపై తృటిలో తప్పిన ప్రాణనష్టం**

**అక్షర కలం : చిట్యాల**



నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో శనివారం తెల్లవారుజామున ఒక భారీ బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దహనమైంది. ప్రయాణికులందరూ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో తృటిలో పెద్ద ప్రాణనష్టం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రెయిన్‌బో ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ లగ్జరీ బస్సు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రయాణికులతో కాకినాడకు బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున సుమారు 2:00 గంటల ప్రాంతంలో ఈ బస్సు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోకి చేరుకుంది. ఆ సమయంలో బస్సు ఇంజన్ నుండి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు చెలరేగాయి.

**డ్రైవర్, క్లీనర్ సమయస్ఫూర్తి**

ఇంజన్‌లో మంటలను గమనించిన బస్సు డ్రైవర్, క్లీనర్ వెంటనే అప్రమత్తమయ్యారు. వారు క్షణాల వ్యవధిలో బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి, బస్సులో ప్రయాణికులను త్వరితగతిన కిందకు దించేశారు. ప్రయాణికులు కిందకు దిగిన కొద్దిసేపటికే మంటలు బస్సు మొత్తం వేగంగా వ్యాపించాయి. చూస్తుండగానే బస్సు పూర్తిగా అగ్నికీలల్లో చిక్కుకుపోయింది.?ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం ప్రాథమిక సమాచారం. మంటలు క్షణాల్లో వ్యాపించడంతో బస్సు డిక్కీలో మరియు లోపల ఉన్న ప్రయాణికుల లగేజీ, విలువైన సామాన్లు, బ్యాగులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట-మేయర్ బుర్రి చైతన్య

**అక్షరకలం నల్గొండ**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సాధారణ సమావేశం శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ అధ్యక్షుడు జరిగింది. ఈ సమావేశంలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసే రైతులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు ఎంతో కృషి చేశాయని అన్నారు. రైతుల సమస్యలపై మార్కెట్ కమిటీ పాలకవర్గాలు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు పూర్తికా వచ్చాయని పేర్కొన్నారు. నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ. 1.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ, మండల ప్రాంతాలకు లింకు రోడ్డు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను నిలిపివేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. తొలిసారిగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ రాజు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాడల జానయ్య, గంటకంపు సైదులు, ఆంజనేయులు, సుంకిరెడ్డి సైదిరెడ్డి, చిట్టిపోలు నాగయ్య, కుక్కడపు శ్రీను, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన కూనంనేని

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ను కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ -సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ఇతర అంశాలపై చర్చించారు. సివి ఆనంద్ పాలనలో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని కూనంనేని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి -సభ్యులు ఎస్కె జానిమియా తదితరులు ఉన్నారు.



## ప్రజలకు సేవ చేయాలి, కసిగా పనిచేసి మళ్లీ గెలవాలి

**- రెండోసారి గెలుపే రాజకీయ భవిష్యత్తుకు కీలకం**

**- మైనంపల్లి రోహిత్‌కు జగ్గారెడ్డి రాజకీయ సూచనలు**

**- ఆసక్తికరంగా మారిన జగ్గారెడ్డి మాటలు**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



కసితో పనిచేసే మళ్లీ గెలవాలని, రెండోసారి గెలుపే రాజకీయ భవిష్యత్తుకు కీలకంగా మారుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజకీయ సూచనలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం జరిగిన ఓ అనుకోని భేటీలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మొదటిసారి సాధించిన విజయాన్ని మరిచి, రెండోసారి ఎన్నికను తొలి ఎన్నికగా భావించి మరింత కసితో పనిచేయాలని రోహిత్‌కు సూచించారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: పోలీసు, రెవెన్యూ అధికారులు;- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు :



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,30)

నారాయణపేట: ప్రతి నెల చివరి తేదీన "పౌర హక్కుల దినోత్సవం" (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతున్నదని పోలీసు మరియు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గతంలో ఉన్న కుల వివక్షత ప్రస్తుతం కొంత తగ్గినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కనిపిస్తున్న అసమానతలు, అంటరానితనం పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ కోసం పోలీసు శాఖ రెవెన్యూ శాఖతో సమన్వయంగా ఈ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి చట్టాల అమలు విధానం, హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన కల్పించడం ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, దళితుల భూవివాదాలు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కులం పేరుతో ఎవరినైనా దూషించడం, వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొల్పేందుకు కుల, మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

# చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

**సోషల్ మీడియాను విద్యాభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




జగిత్యాల మే 29 (అక్షర కలం)

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్నేహ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం మరియు సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలికల బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల మరియు వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం 33% రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గమనించాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

అక్షర కలం సిద్దిపేట మే 31:



సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అభివృద్ధి మరియు మహోత్సవ నిర్వహణ కోసం రూ. 10,000 (పదివేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పోచమ్మ తల్లి కటాక్షం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**... శేష జీవితం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలి.**

**... రిటైర్డ్ అయిన పోలీసులకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది.**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,30)



ధన్వాడ పోలీస్స్టేషన్లో ఎం ఎస్ ఐ ఎం ఎ. సమ్మద్ విధులు నిర్వర్తించి నేడు పదవి విరమణ పొందిన మరియు నర్వ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కె ఆంజనేయులు నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన వారికి స్వీట్స్ పంచారు. పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి ఎస్సై వరకు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన ఎ ఎస్ ఐ ఎం ఎ సమ్మద్ 1984 బ్యాచ్, హెచ్ సి కె ఆంజనేయులు 1992 బ్యాచ్ కి చెందిన వారి సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సూపరిటెండెంట్‌కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ , సీఐ లు శివ శంకర్ , రామ్ లాల్, ఎస్ ఐ లు నరేష్, రమేష్, వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

# మన హక్కులు -- మన గొంతు" నినాదంతో మాక్ పార్లమెంట్ నిర్వహణ..

**- సభాపతులుగా, మంత్రులుగా మారిన విద్యార్థినులు.....**

**- బాలికల గొంతుకకు వేదికగా మాక్ పార్లమెంట్......**

**- హక్కులు, భద్రత, విద్య అంశాలపై విద్యార్థుల చర్చలు.....**

**- స్నేహ కార్యక్రమంలో బాలికల చురుకైన భాగస్వామ్యం.....**

**- ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపు.....**

**- స్నేహ కార్యక్రమంలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్.....**

**- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన స్నేహ కార్యక్రమం (మాక్ పార్లమెంట్)......**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....**

మెదక్ /కొల్చారం మే 30(అక్షర కలం):-



ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా నిర్వహించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు.

బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు.

బాలికల రక్షణ, సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూలనకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్రదించాలని, ఇంట్లో ఏమైనా సమస్య తలెత్తితే సఖి సహాయ కేంద్రం 181, పోలీస్ 100 కు డయల్ చేయాలని, అలాగే రాష్ట్రంలో గుట్కా, పొగాకు, గంజాయి విక్రయాలు, సరఫరాపై నిషేధం ఉందని, అలాంటి అలవాట్లకు ఎవరైనా బానిస అయితే, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఈగల్ బృందం 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి వాటి గురించి ఈ స్నేహ సంఘాలు చర్చించాలని, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (పోకసో ) చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏవైనా వేధింపులు, హింస (లేదా) భద్రతా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. సాధికారత అంటే కేవలం ఉద్యోగం (లేదా) ఆర్థిక స్వావలంబన మాత్రమే కాదని, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఆత్మగౌరవం, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం కూడా సాధికారతలో భాగమేనని వివరించారు. బాలికలు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పనిచేసే ప్రతి సందర్భంలో నైతిక విలువలు (ఇతిక్స్ ) పాటించాలని, జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నీతి, నిజాయితీ, మానవతా విలువలతో రాజీ పడకూడదని చెప్పారు. మంచి వ్యక్తిత్వమే జీవిత విజయానికి పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 14000 మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వక్తృత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలు, సమస్యలను విశ్లేషించే దృక్పథం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. బాలికల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన మార్గాలపై ప్రత్యేక అవగాహన ఉండాలని తెలిపారు. తమ అభిరుచులు, ప్రతిభకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాలికల భద్రత దృష్ట్యా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో (పోకసో ) చట్టం, స్టాకింగ్ వంటి నేరాలపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలనిసూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, వేధింపులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉల్లాస్ కింద ట్రైనర్, లెర్నర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్.డి.ఓ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ , బి డబ్ల్యు ఓ హేమా భార్గవి , అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి సంబంధిత ॰ కిశోర బాలికలు పాల్గొన్నారు.


# అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు

**- ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం --**

**కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు. వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు మరియు ఎముక పునర్నిర్మాణం ) చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్‌ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్ సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపువిజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా 13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలను కాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు. అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు. ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955